W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

20-8-2025





## సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన

# వాయిదా

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపరాష్ట్రపతి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అత్యవసరంగా ఢిల్లీ వెళ్తున్న కారణంగా భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, బహిరంగ సభ కార్యక్రమాలు వాయిదా వేయడం జరిగింది.



07




06

# భళా.. కారేపల్లి

## పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం

- 2వేల కొత్త రేషన్ కార్డుల జారీ
- 3వేల మందిని రేషన్ కార్డుల్లో యాడింగ్
- 338 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- సింగరేణి తహసిల్దార్ ఆఫీసులో వేగంగా ఫైళ్ళ క్లియరెన్స్
- భూ భారతి ఫైళ్ళ పరిష్కారంలో జిల్లాలో ఏడో స్థానంలో సింగరేణి తహసిల్దార్ కార్యాలయం
- రైల్వే, సీతారామ, హైవే భూసేకరణలోనూ భళా...

పేదల సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందే విధంగా సంక్షేమ ఫలాలు పేదలకు అందాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నూటికి నూరుపాళ్ళు నెరవేర్చే విధంగా సింగరేణి తాసిల్దార్ కార్యాలయం పని చేస్తుంది. సంక్షేమ ఫలాలు పేద ప్రజల దరి చేరు తున్నాయడానికికార్యాలయం వెలువరించిన అధికారిక లెక్క లే స్పష్టం చేస్తున్నాయి.



### 338 కళ్యాణ లక్ష్మి చెక్కులు...

ప్రజా ప్రభుత్వంలో 338 కళ్యాణ లక్ష్మి చెక్కుల ఫైళ్లను వేగవంతంగా క్లియర్ చేసి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. జిల్లా అధికారుల ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేస్తూనే అనేక పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన వారికి సమాధానం చెబుతూ వారి సమస్యలకు కూడా పరిష్కారం చూపే విధంగా సింగరేణి తహసిల్దార్ కార్యాలయం యంత్రాంగం పనిచేసినదనడానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బహిరంగ వేదికల్లో ప్రశంసించిన తీరే ఉదాహరణ...



07

### మాతా-శిశు కేంద్రం రోగుల కష్టాల మకాం!

**పిల్లల ప్రాణాలతో చెలగాటం**

ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మాతకి , శిశు కేంద్రం ప్రజలకు కష్టాల కేంద్రమైంది. రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపా యల వ్యయంతో నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక ఆస్పత్రి ఇప్పుడు రోగులకు భరోసా కాక, భయంకర అనుభవం కలిగిస్తోంది. ఆస్పత్రిలోకి అడుగుపెట్టిన క్షణం నుంచే రోగులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొనే ఇబ్బందులు మాటల్లో చెప్పలే నివి. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, పరిశుభ్రత లేకపోవడం, సౌకర్యాల కొరత, పై అధికారుల పర్యవేక్షణ లేమి అన్ని కలసి రోగులపై భారమై పడుతున్నాయి.



05

### విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగించండి

**వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి**

గత ఏడాది నుంచే విద్యుత్ పోల్‌లపై ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు పలుమార్లు సూ చించినప్పటికీ స్పందన లేదని ఇప్పటికైనా వారు విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లు తొలగించకపోతే కఠినంగా వ్యవహరిస్తామని సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి హెచ్చరించారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్లో మంగళవారం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది.

## ఫోటోగ్రాఫర్ ప్రతిభకు బంగారు పతకం




**పెనుబల్లి,ఆగస్టు19: మహా:** గత స్మృతులను సజీవంగా ఉంచుతూ కాలంతోపాటు కొత్త పుంతలు తొక్కుతున్న జీవ కళ ఫోటోగ్రఫీ. ఈ వృత్తిలో అద్భుతమైన నైపుణ్యం కలిగిన వారు అనేకం. వారిలోని సృజనాత్మకత వెలికి తీయడానికి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియా ఇంట ర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐ.ఐ.పి.సి),ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పి.ఎ.ఐ) సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ విజయ వాడ పట్టణంలోని బలోస్వావు భవన్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దేశం లోని వివిధ ప్రాంతాల ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు. ఈ ప్రదర్శనలో పోటీపడిన తెలంగాణ వాసి పెనుబల్లి మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన కొప్పుల గోపాలరావుకు ప్రపంచ ఆదివాసి జీవనశైలి పై తీసిన ఛాయాచిత్రానికి గోల్డ్ మెడల్ వరించింది. ఈ గౌరవాన్ని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, పి.ఎ.ఐ వైస్ ప్రెసిడెంట్ కొంపల్లి సుందర్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక చైర్మన్ తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం ఫోటోగ్రఫీ కళను గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తున్నందుకు ఫోటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేశారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టిన పంచాయతీ



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా దోమల నివారణ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గత కొద్ది రోజులుగా విరామం లేకుండా వస్తున్న వర్షాలకు గ్రామంలోని అన్ని వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో, చెత్త, పిచ్చి చెట్లు ఉన్న ప్రాంతాల్లో, డ్రైనేజీల్లో తెమోఫాస్ పిచికారి చేశారు. మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేస్తే కేసులు నమోదు



**ఖమ్మం, మహా:** బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించి షాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడు కలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.

## యూరియా పై యుద్ధభేరి




**ఖమ్మం, మహా:** కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో తెలంగా ణకు యూరియా కే టాయింపులో తీవ్ర అన్యా యం జరుగుతోందని.. ఖమ్మం ఎంపీ రామసహా యం రఘురాం రెడ్డి పార్లమెంట్ ఆవరణలో నిరసన గళమెత్తారు. తెలంగాణకు చెందిన ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి "మా రాష్ట్రానికి యూరియా నిల్వలు కేటాయించండి.. మా రైతుల ఇబ్బందులు తీర్చండి.." అంటూ నినాదాలతో హోరెత్తించారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరై.. వీరి నిరసనకు మద్దతు తెలిపారు. కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు..ఇంకా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు.

**ఈసీ తీరుపై కూడా:** ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఓట్ల చోరీ అంశాలను ప్రస్తావిస్తూ.. పార్లమెంట్ ఆవరణలో ఎంపీల నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్లకార్డులు చేతబట్టి పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**ఖమ్మం,మహా:** వనమహోత్సవం క్రింద ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధ్యం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు, ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాకు ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు 25.71 లక్షల మొక్కలు నాటామన్నారు. శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మొక్కల పచ్చదనంతో స్పష్టమైన మార్పు రావాలన్నారు. నగరం, పట్టణాల్లో మీడియన్స్ పచ్చదనం తో తీర్చిదిద్దాలన్నారు. గ్రామాల ప్రారంభం వద్ద గ్రామం పేరు, వనమహోత్సవం-2025 బోర్డులు ప్రదర్శించి, గ్రామాల్లో ప్రవేశం వద్ద పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండేలా చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 75 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 52 కేసులు కోలుకున్నాయని, 23 కేసులు యాక్టివ్ గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన ఇళ్ళు, పరిసర 60 ఇండ్లలో ఫీవర్ సర్వే, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలన్నారు. లక్షణాలున్న వారికి వెంటనే పరీక్షలు చేయాలన్నారు. ఎంపీవో లు క్షేత్ర పర్యటనలు చేసి, పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 16 వేల 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 12 వేల 574 ఇండ్ల మార్కింగ్ పూర్తిచేసి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. తెలిపారు. మిగులు ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. పురోగతి లో వెనుకబడ్డ మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానెల్ ల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిందని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానెల్ ల ఏర్పాటుకు ఇప్పటి వరకు ఇంకనూ ప్రభుత్వ కార్యాలయాల వివరాలు సమర్పించని శాఖల అధికారులు, నిర్దేశిత నమూనా లో వివరాలు రెండు రోజుల్లోగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జీరో పవర్ బిల్లుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లో లైన్ ప్రాంతాలు, పునరావాస కేంద్రాల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలకు నీరు నిలిచిన ప్రాంతాల్లో యాంటీ లార్వా పిచికారీ, ఆయిల్ బాల్స్, గంబుషియా చేపలు వదలడం చేయాలన్నారు. త్రాగునీటి వనరుల్లో ట్యా%శీ%కుల శుభ్రం, క్లోరినేషన్ చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇందిరా గిరి జల వికాస పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ పథకం క్రింద పోడు పట్టా ఉన్న ప్రతి రైతు పొలంలో సోలార్ పంప్ సెట్ల ద్వారా మోటార్ ఏర్పాటు కు చర్యలు చేపట్టనుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 11 వేల 786 మంది లబ్దిదారులకు చెందిన 27 వేల 447 ఎకరాల్లో ఈ పథక లబ్ది చేకూరుతుందన్నారు. గ్రౌండ్ వాటర్ శాఖ సమన్వయం తో ఎక్కడ నీటి లభ్యతకు ఉందో గుర్తించి, రాబోయే 3 సంవత్సరాల్లో లబ్దిదారులందరికి పథక లబ్ది చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్స్, త్రాగునీటి వసతికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. నెల రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద జిల్లాలో గ్యాప్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో లాగిన్ యాక్టివేట్ చేయాలి. జిల్లాలో ఎన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీటి వసతి లేదో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో ఎన్ని హౌజ్ హోల్డ్స్ ఉన్నాయి, ఎన్ని వాటర్ కనెక్షన్లు ఉన్నవి నివేదిక ఇవ్వాలని, నీటి వసతి లేనిచోట ఇజిఎస్ ద్వారా నీటి వనరుల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఎంపీడీవోకు ఘన సన్మానం



**కారేపల్లి, మహా :** ఉత్తమ ఎంపీవోగా అవార్డు అందుకున్న కారేపల్లి ఎంపీవో ఇంచార్జీ ఎంపీజీవో మల్లెల రవీంద్ర ప్రసాద్‌ను కారేపల్లి ప్రభుత్వర్ జూనియర్ కళాశాలలో మంగళ వారం సన్మానించారు. కారేపల్లి మండలంలో సమస్యలపై తక్షణమే స్పందించటం,జీపీ కార్యదర్శులతో సమన్వయంతో పనులు చేయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కారేపల్లి ఎంపీవో, ఇంచార్జీ ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో ఉత్తమ అవార్డును కలెక్టర్ చేతుల మీదిగా అందున్నారు. ఎంపీవో సేవలను గుర్తు చేసుకుంటూ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు శేషుప్రసాద్, సుధారాణి, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
20-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## గతంలో వెలుగులోకి వచ్చిన అంశాలు

2014లోనే రాష్ట్ర విభజన తర్వాత క్రికెట్ నిధుల పంపకం, క్లబ్‌ల లిస్టుపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. 2017లో సుప్రీంకోర్టు లోధా కమిటీ మార్గదర్శకాలు అమలు చేయాలని ఆదేశించినా, అవి అమలుకాలేదు. 2020లో క్రికెట్ అకౌంట్లలో అవకతవకలపై పలు కేసులు నమోదయ్యాయి కానీ పూర్తి దర్యాప్తు జరగలేదు. 2023లో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయినప్పటికీ, నిందితులపై పెద్దగా చర్యలు తీసుకోలేదు. ఈ క్రమం మొత్తం చూస్తే, అవినీతి ఆరోపణలు కొత్తవి కావని, కానీ వాటిపై కఠిన చర్యలు మాత్రం ఎప్పుడూ లేవని స్పష్టమవుతోంది.



# 200 కోట్ల క్రికెట్ అవినీతి బాంబు

## నకిలీ ఆడిట్లు - నిధుల మాయం

- క్లబ్ ఓట్లు కూడా నకిలీవేనా?
- 90 ఏళ్ల చరిత్ర - మౌలిక వసతుల శూన్యం
- జిల్లాల పేరుతో కోట్ల దోపిడీ

**ఖమ్మం, మహా:** లితెలంగాణ క్రికెట్ వేదిక మరోసారి సంచలన ఆరోపణలతో తలెత్తింది. ఆడదగిన మైదానాలు లేని క్లబ్‌లకే ఓటు హక్కులు ఇచ్చిన వాస్తవాలు, కాపీ చేసిన ఆడిట్ నివేదికలు, జిల్లాల అభివృద్ధి పేరుతో కోట్లు మాయం చేసిన చరిత్ర%ా% ఇవన్నీ వెలుగులోకి రావడంతో, 200 కోట్లకుపైగా నిధులు క్రికెట్ అభివృద్ధి బదులు వ్యక్తుల కబాళీలోకి వెళ్లిపోయాయన్న అనుమానం బలపడుతోంది. గతంలోనే అనేకసార్లు న్యాయస్థానాలు, సుప్రీంకోర్టు నియమించిన కమిటీలు సంస్కరణలు సూచించినా, అవన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. క్రికెట్ క్రీడాకారులు, గ్రామీణ యువకులు ఎదురుచూసిన మౌలిక వసతులు మాత్రం ఇంకా దూరంగానే ఉన్నాయి.తెలంగాణ క్రికెట్ చరిత్రలో అవినీతి ఆరోపణలు కొత్తవి కావు. దశాబ్దాలుగా నడుస్తున్న వాదోపవాదాలు, కోర్టు కేసులు, ఇంటర్నల్ ఆడిట్ నివేదికలు అన్నీ ఒకే విషయాన్ని చెబుతున్నాయి.

### క్రికెట్ పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం మాయం

ఇటీవలి సంవత్సరాల్లో వెలుగులోకి వచ్చిన ఆడిట్ పత్రాల ప్రకారం, 2022%-%23 మరియు 2023%-%24 ఆర్థిక నివేదికలు ఒకదానిని ఒకటి కాపీ చేసినట్టుగా ఉండటమే కాకుండా, స్వంత ఆడిటర్లే తిరస్కరించిన నివేదికలను జనరల్ బాడీ ఆమోదించింది. ఇది సిఏజి మార్గదర్శకాలకు స్పష్టమైన విరుద్ధం.

### నకిలీ క్లబ్ ఓట్లు

క్రికెట్ జట్లు పెట్టని, బీసీసీఐ నియమాలకు సరిపోని క్లబ్‌లకూ ఓటు హక్కులు ఇచ్చిన వాస్తవాలు బయటపడ్డాయి. ఇది క్రీడాకారుల భవిష్యత్తును తాకట్టు పెట్టినట్లేనని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. నిజంగా ఆడదగిన మైదానాలే లేని జిల్లాల క్లబ్‌లు నివేదికల్లో పెద్ద సంఖ్యలో చూపబడటం ప్రశ్నార్థకం.

### జిల్లాల పేరుతో కోట్లు మాయం

గత 10 సంవత్సరాలుగా జిల్లాల్లో మౌలిక వసతుల పేరుతో కోట్ల రూపాయలు కేటాయించినా, ఆ సౌకర్యాలు ఎక్కడా కనిపించడం లేదు. ఖాళీ పత్రాలు, అబద్ధపు రిపోర్టుల ఆధారంగా నిధులు మాయం చేసిన ఘటనలు పలు దర్యాప్తుల్లో బయటపడ్డాయి. ఇప్పటి వరకు బయటపడిన ఆధారాల ప్రకారం కనీసం రూ.12 కోట్లకుపైగా జిల్లాల క్రికెట్ పేరుతో మాయం చేసినట్లు సమాచారం.

### సంస్కరణలు పక్కనబెట్టిన చరిత్ర

మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ సిఫార్సులు సుస్పష్టంగా ఉన్నా, వాటిని పట్టించుకోకుండా పాత పద్ధతులు కొనసాగుతున్నాయి. నేరాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఇప్పటికీ పదవుల్లో కొనసాగుతున్నారన్నది సంస్కరణల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం.

### 90 ఏళ్ల క్రికెట్ చరిత్ర -శూన్యం మిగిలిన మౌలిక వసతులు

తెలంగాణలో క్రికెట్‌కు 90 ఏళ్ల చరిత్ర ఉన్నా, రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి మైదానాలు రెండు మినహా కనిపించకపోవడం ఆశ్చర్యకరం. గ్రామీణ క్రికెట్ క్రీడాకారులు ఈ అవినీతి మూలంగా అవకాశాలు కోల్పోతున్నారని, వారి కలలు నశిస్తున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు.

## తెలంగాణ ఐఏఎస్-ఐపీఎస్ అధికారులపై బీఆర్ఎస్ ఫిర్యాదు



**ఖమ్మం, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలతో తెలంగాణలోని ఇద్దరు అగ్రశ్రేణి అధికారులపై బహిరంగంగా బీఆర్ఎస్ పోరాటం ప్రారంభించింది. మంగళవారం నాడు ఢిల్లీలో కేంద్ర సిబ్బంది, ప్రజా వ్యవహారాల శాఖా మంత్రి జితేంద్ర ప్రసాద్‌ను కలిసిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు, ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదులో ముఖ్యంగా ఐపీఎస్ అధికారి డి.ఎస్. చౌహాన్ మరియు ఐఏఎస్ అధికారి హరి చందన పేర్లు ప్రస్తావించబడ్డాయి. వీరు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని, అధికారుల తటస్థ ధోరణి విస్మరించి, రాజకీయపరమైన వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూల వాతావరణం సృష్టించే ప్రయత్నం చేశారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.

## జంతర్ మంతర్‌లో ఎంపీ రఘురాం రెడ్డి నిరసన




**ఖమ్మం, మహా.:** గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని.. అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై.. మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో.. ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. సంఘీభావం ప్రకటించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

## పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు



**ఖమ్మం, మహా:** భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం తెలిపారు.

## గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమం

**బోనకల్ మహా:** ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ఉన్న గోడ గడియారాలు నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో, ఈరోజు బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ లాయర్ బాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జయరాజు, మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
20-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ నమోదు తప్పనిసరి



**జూలూరుపాడు, ఆగస్టు 19, (మహా):** గణేష్ మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు తెలంగాణ పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ నందు, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం తప్పనిసరిగా ధరఖాస్తు చేసుకోవాలని, గణేష్ నిర్వహణ కమిటీలకు జూలూరుపాడు ఎస్సై బి రవి సూచించారు. ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని ఆయన తెలిపారు.

# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి



**ఖమ్మం, మహా:** పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, పాడి పశువుల కొనుగోలు, రవాణా, భీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేశారు.

# అకస్మికంగా నర్సరీల తనిఖీ



**కూసుమంచి, మహా:** నర్సరీ చట్టానికి లోబడి నాణ్యమైన మొక్కలను రైతులకు అందజేయాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎం.మధుసూదన్ నర్సరీ నిర్వాహకులను హెచ్చరించారు. మంగళవారం కూసుమంచి మం డల పరిధిలోని కేశవపురం, గోపాలరావుపేట లోని నర్సరీలను తనిఖీ చేసి తగు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. అందరు నర్సరీ చట్టం కి లోబడి నాణ్యమైన మొక్కలను రైతులకు పెంచి అందచేయాలనీ సూచించారు. అలాగే నర్సరీ చట్టాన్ని ఉల్లంగించిన వారి పై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ లో పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి అపర్ణ పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో 25 కుటుంబాలు చేరిక



**జూలూరుపాడు, మహా:** జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండ కు చెందిన సుమారు 25 కుటుంబాలు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాకర్ల గ్రామానికి చెందిన చావా వెంకట రామారావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో అనేక కుటుంబాలు పార్టీలో చేరుతున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లడి నరసింహారావు, చావా వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంపై విష జ్వరం పంజా

## దృష్టి సారించండి

నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గత పది రోజుల వర్షాల కారణంగా జిల్లా అంతటా జలమునిగిన వాతావరణం ఏర్పడిందని, దాని ప్రభావం ఆరోగ్య రంగంపై తీవ్రంగా పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పరిస్థితిని గమనించి కఠిన చర్యలు తీసుకుంటే మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించవచ్చని ఆయన అభిప్రా యపడ్డారు. ప్రజలు ఆందోళనలో ఉన్నప్ప టికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయభాయ్ ఆధ్వర్యంలో తగిన చర్యలు త్వరితగతిన ప్రారంభమవు తాయని, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అధికారులు కృషి చేస్తారనే నమ్మకం ఉందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## పారిశుధ్యం పై దృష్టి పెట్టండి.... బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో జ్వర బాధితులు ఆస్పత్రులకు తరలించబడుతుండగా, గత పది రోజులలోనే 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం జిల్లావాసుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి విజయభాయ్ కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన జిల్లాలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ, భారీ వర్షాల ప్రభావంతో గ్రామాలు, పట్టణాల్లో మురుగు నీరు పేరుకుపోయి పారిశుద్ధ సమస్యలు అధికమయ్యాయని, దోమల ఉద్ధృతి పెరగడంతో ప్రజలు విషజ్వరాలు, వైరల్ జ్వరాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో కేసులు నమోదు కావడం, పలువురి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఈ సందర్భంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ పనులను అత్యవసరంగా చేపట్టడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , మండల ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామాల వారీగా ప్రజలకు సేవలు అందించాలనీ, మందులు మరియు రక్తపరీక్షా సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బిజెపి నాయకులు గంట్యాల విద్యాసాగర్ ,అల్లిక అంజయ్య, నల్లగట్టు ప్రవీణ్ ఉన్నారు.

# రహదారులపై పారుతున్న వరద నీరు.. పదిరోజులుగా రాకపోకలు బంద్

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలో గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు ఆయా గ్రామాల చెరువులు అలుగులు పొంగిపొర్లుతున్నాయి..దీంతో 10 రోజుల నుంచి ఇప్పటి వరకు పొంగుతూనే ఉన్నాయి. రహదారులపై నుంచి వరద ఉధృతింగా పారుతుంది. దీంతో జీళ్ళచెరువు నుంచి చేగొమ్మ కు, జీళ్ళచెరువు నుంచి కొండాపురం,



నర్సింహులగూడెం నుంచి పోచారం, కిష్టాపురం నుంచి ముత్యాలగూడెం రోడ్లపై నీళ్ళు



ప్రవహిస్తున్నాయి. కాగా 10రోజుల నుంచి ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపో

# ఘనంగా ఫొటోగ్రాఫర్లు దినోత్సవం వేడుకలు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని సోఫీయా స్టూడియో వద్ద మంగళవారం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలను మండలంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ మహ్మద్ హాఫీజుద్దిన్ తొలి కెమెరాను ఆవిష్కరించిన లూయిస్ జాకస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సంఘం మండల అధ్యక్షుడు బొల్లికొండా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వడ్తియా నాగు నివాళ్ళు అర్పించగా, పోటో, వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాఫీజుద్దీన్ మాట్లాడుతూ పోటో, వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉంటూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా పోటో, వీడియోలను తీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కానీ పోటో, వీడియో గ్రాఫర్లు సమస్యలు చాలా ఉన్నాయని, ప్రభుత్వానికి తెలియజేశామని, కచ్చితంగా పరిష్కరిస్తారనే నమ్మకం ఉందన్నారు. పోటో, వీడియో గ్రాఫర్లందరకి అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించారు. కూసుమంచి మండలం లోక్యతండాకు చెందిన ఫోటోగ్రాఫర్ వడ్తియా నవీన్ ఇటీవలే అకాల మరణం చెందగా ఆయన కుటుంబానికి కూసుమంచి మండలం ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఅర్థిక చేయూతను అందించారు. మంగళవారం లోక్యతండాలోని నవీన్ ఇంటికీ వెళ్ళిన యూనియన్ నాయకులు, పోటో గ్రాఫర్ లు నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.23,000 సహాయం అందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ మహ్మద్ హాఫీజుద్దిన్, సంఘం మండల అధ్యక్షుడు బొల్లికొండా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వడ్తియా నాగు , కమిటీ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటో గ్రాఫర్స్‌కు ఘన సన్మానం



**జూలూరుపాడు, ఆగస్టు, 19, (మహా):** ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఫోటో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫోటో గ్రాఫర్స్ అయినా షేక్ బుడెన్ పాషా, అచ్యుత్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా ఫోటోగ్రఫీ రంగంలో పనిచేస్తున్నామని అన్నారు. 120 ఫిలిమ్స్ నుంచి, 35 ఎంఎం ఫిలిమ్స్ వరకు బ్లాక్ అండ్ వైట్ ఫోటోస్ కాలం నుండి ఈ రంగంలో అనుభవం ఉన్నట్లు తెలిపారు. నాటి నుండి నేటి వరకు ఈ రంగాన్నే నమ్ముకుని రాణిస్తూ, నేటి టెక్నాలజీ తో దూసుకుపోతున్న యువకులతో పోటీపడి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎస్వీఆర్, బబ్లు, సాంబ, చారి, పుల్లారావు, సమీర్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లు ఎవరు కృత్రిమ కొరత సృష్టించ వద్దు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పాత మామిడి తోటలకు జీవం డిజిటల్ వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యం గురించి జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన కూసుమంచి మండలంలోని ఎరువుల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరు కృత్రిమ కొరత సృష్టించరాదని, రైతుల అవసరాల మేరకు యూరియా ఇతర ఎరువులను అందించాలని, చిన్న, సన్న కారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని, నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలని, స్టాక్ రిజిస్టర్ లను రైతు వారి ఎరువుల విక్రయాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.

## ఆర్ అండ్ బీ శాఖ అధికారులు నోటీసులు



**అశ్వాపురం, మహా:** అశ్వాపురం మండలం పరిధిలోని మొండికుంట గ్రామంలో ఈరోజు ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. డ్రైనేజీ కన్నా ముందుగా దుకాణాలు, కాంప్లెక్సులు లేదా ఇతర నిర్మాణాలు చేసుకున్న వారికి అధికారులు నోటీసులు జారీ చేశారు. వారంలోపు ఖాళీ చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బీ శాఖ అధికారులు నోటీసు లో స్పష్టం చేశారు.



## వినోబానగర్‌లో విష సర్పాలు

**జూలూరుపాడు, ఆగస్టు 19, (మహా):** మండల పరిధి వినోబానగర్ గ్రామంలో విష సర్పాల బెడద ఎక్కువైందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. అటవీ ప్రాంతానికి దగ్గర గ్రామం కావడం, వర్షాల వరదకు పాములు ఊర్లోకి వస్తున్నట్టు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో గత 15 రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు పాము కాటికి గురయ్యారు. అది మరువకముందే సోమవారం భారీ పాము గ్రామంలో దర్శనం ఇవ్వడంతో గ్రామస్తులంతా భయాందోళన చెందారు. దానికి తోడు గ్రామంలో వీధిలైట్లు లేక, పారిశుద్ధ్యం పనులు చేయక గ్రామం అస్తవ్యస్తంగా ఉందని వాపోయారు. వెంటనే సంబంధిత మండల అధికారులు గ్రామంలో వీధిలైట్ల తో పాటు, పారిశుద్ధ్యం పనులు చేపియాలని కోరుతున్నారు

## ఛలో ప్రజా భవన్‌కు కదిలి రావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 19 (మహా):** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఐటీయూ కార్యాలయంలో సమావేశం అయ్యారు. జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి మల్లెల రామనాథం కరుణాకర్ గోపాల్ రావు భూక్య రమేష్ రవి మాట్లాడారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి , కరుణాకర్, మల్లెల రామనాథం, భూక్యా రమేష్, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగించండి.



**ఖమ్మం, మహా:** గత ఏడాది నుంచే విద్యుత్ పోల్‌లపై ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు పలుమార్లు సూచించినప్పటికీ స్పందన లేదని ఇప్పటికైనా వారు విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లు తొలగించకపోతే కఠినంగా వ్యవహరిస్తామని సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి హెచ్చరించారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్లో మంగళవారం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ గత ఏడాది నుంచే విద్యుత్ పోల్‌లపై ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు పలుమార్లు సూచించినప్పటికీ, దానిని పెద్దగా పట్టించుకోలేదని అన్నారు, కేబుల్ వైర్లు గుత్తులుగా ఉండటం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ముందుగా ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. కేబుల్ వైర్లను సక్రమంగా రి-అలైన్మెంట్ చేయాలని, లేకపోతే అవి తప్పనిసరిగా తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గ్రంథాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు



**ఖమ్మం, మహా:** గ్రంథాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. 2025–26 బడ్జెట్ ఖర్చు చేయుటకు ఆమోదం, నూతన ప్రతిపాదనలు, నేలకొండపల్లిలో నూతన భవన నిర్మాణం, ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అదనపు నూతన భవన నిర్మాణం, పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలు వంటి పలు అంశాలపై చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## యూరియా కోసం పడిగాపులు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం బేతంపూడి సొసైటీ సహకార సంఘం ఎదుట యూరియా మందు కట్టల కోసం గంటలకొద్దీ లైన్లో నిలబడి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు పట్టుకొని గంటల వ్యవధి లైన్లో నిలబడి తీరా తీసుకునే సమయంలో మూడు కట్టలు యూరియా ఇస్తూ ఉండడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పది సంవత్సరాలుగా ఈ దుస్థితి లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే రైతులను ఇంటికాడ పని వదులుకొని లైన్లో నిలబడి పరిస్థితి ఏర్పడిందని మార్పు మార్పు అని చెప్పి మార్పు తెచ్చారని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు గత పది సంవత్సరాల లో యూరియా కొరత అనే మాటే వినబడలేదని మళ్లీ కాంగ్రెస్ గుర్తు చేస్తున్నాయని రైతులు తమ గోడు వెల్లబోసుకుంటున్నారు.

## సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన ఏడిఏ



**జూలూరుపాడు, ఆగస్టు 19, (మహా):** మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయాన్ని కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసింహారావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ ఎరువుల నిలువల తోపాటు, రికార్డులను పరిశీలించారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రైతులు పూర్తిగా ఎరువులపైనే ఆధారపడకుండా, నానో యూరియా, నానో డిఏపి వలన ఉపయోగాలు తెలుసుకొని పంటలకు పై మందుగా పిచికారి చేసి దిగుబడులు సాధించాలని, వాటి యొక్క ఉపయోగాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్, సొసైటీ కార్యదర్శి రమణారెడ్డి, కార్యాలయ సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ప్రవీణ్ ఉపేందర్‌కి సన్మానం



**తిరుమలయపాలెం,మహా** ప్రపంచ ఫోటోగ్రఫీ 186 దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని పిండి ప్రోలు ,బీరోలు గ్రామానికి చెందిన సీనియర్ ఫోటో గ్రాఫర్లు ఎల్. ప్రవీణ్ కుమార్ ఆర్.ఉపేందర్‌కి మంగళ వారం ఖమ్మం నగరంలోని భక్త రామరాజు కళాక్షేత్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్ సమావేశంలో ఘనంగా సన్మానించారు.

# పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం

- 2వేల కొత్త రేషన్ కార్డుల జారీ
- 3వేల మందిని రేషన్ కార్డుల్లో యాడింగ్
- 338 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- సింగరేణి తహసిల్దార్ ఆఫీసులో వేగంగా ఫైళ్ళ క్లియరెన్స్
- భూ భారతి ఫైళ్ళ పరిష్కారం లో జిల్లాలో ఏడో స్థానంలో సింగరేణి తహసిల్దార్ కార్యాలయం
- రైల్వే, సీతారామ, హైవే భూసేకరణలోనూ భళా...



కారేపల్లి, మహా:పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందే విధంగా సంక్షేమ ఫలాలు పేదలకు అందాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నూటికి నూరుపాళ్ళు నెరవేర్చే విధంగా సింగరేణి తాసిల్దార్ కార్యాలయం పనిచేస్తుంది.. సంక్షేమ ఫలాలు పేద ప్రజల దరిచేరుతున్నాయడానికి కార్యాలయం వెలువరించిన అధికారిక లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. వేలాది దరఖాస్తులు వచ్చినా విసుకు చెందకుండా రెవెన్యూ కార్యాలయ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రజల మెప్పు కూడా పొందుతోంది. పదేళ్ల తర్వాత చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియతో తాసిల్దార్ కార్యాలయం మూడు నెలలుగా కిటకిటలాడుతోంది. వేలాదిగా అప్లికేషన్లు వచ్చినప్పటికీ ఇద్దరు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఉండాల్సిన మండలంలో ఒక్కరే ఉన్నప్పటికీ అన్నింటినీ ఓపికతో పరిశీలించి ఏ ఒక్క అర్హుడు కూడా నాకు రేషన్ కార్డు రాలేదు అనే పదం వినపడకుండా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయడంలో సింగరేణి తాసిల్దార్ కార్యాలయం ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చింది. ఇప్పటివరకు మండలంలో మూడు వేల కొత్త రేషన్ కార్డులు, మరో నాలుగు వేల మందిని రేషన్ కార్డుల్లో యాడింగ్ చేసే ప్రక్రియను ఆర్ఐ నరసింహారావు, తహసిల్దార్ రమేష్ నేతృత్వంలో ఆఫీస్ సిబ్బంది విజయవంతంగా పూర్తి చేశారు. ఉన్నతాధికారుల మన్ననలు కూడా పొందారు.

### భూభారతి ఫైళ్ళ క్లియరెన్స్‌లో జిల్లాలో ఏడో స్థానం...

రైతులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యల పరిష్కారం లో సింగరేణి మండలం జిల్లాలో ఏడో స్థానంలో నిలిచింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తు లను పెండింగ్ పెట్టకుండా వేగంగా పరిశీలన జరిపి 200 భూభారతి ఫైళ్లను తాసిల్దార్ కార్యాలయం క్లియర్ చేసింది. ఫైళ్ల క్లియరెన్స్ లో ఆర్ ఐ నరసింహారావు కీలకంగా వ్యవహరిస్తూ సీనియర్ అసిస్టెంట్, డిప్యూటీ తాసిల్దార్, జూనియర్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకుంటూ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లు లేకుండా ప్రజలను ఏమాత్రం తిప్పుకోకుండా ఇబ్బంది పెట్టకుండా చేసిన పనులు అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులను కూడా మెప్పించాయి.

### 338 కళ్యాణ లక్ష్మి చెక్కులు

ప్రజా ప్రభుత్వం లో 338 కళ్యాణ లక్ష్మి చెక్కుల ఫైళ్లను వేగవంతంగా క్లియర్ చేసి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. జిల్లా అధికారుల ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయ వంతం చేస్తూనే అనేక పనుల నిమిత్తం కార్యాల యానికి వచ్చిన వారికి సమాధానం చెబుతూ వారి సమస్యలకు కూడా పరిష్కారం చూపే విధంగా సింగరేణి తహసిల్దార్ కార్యాలయం యంత్రాంగం పనిచేసిన దనడానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బహిరంగ వేదికల్లో ప్రశంసించిన తీరే ఉదాహరణ.

### భూసేకరణలోనూ భళా...

మండలంలోని గాదపాడు చర్లపల్లి రైల్వే క్రాసింగ్ స్టేషన్ కు భూ సేకరణ, డోర్నకల్ కొత్తగూడెం డబ్బింగ్ లైన్ లో కొత్త కమలాపురం, గేట్ కారేపల్లి, కారేపల్లి, కోమట్లగూడెం, మాణిక్యారం, రేలకాయలపల్లి గ్రామాల చెందిన 300 మంది రైతుల నుంచి భూమిని సేకరించడంలో కూడా సింగరేణి తహసిల్దార్ కార్యాలయ యంత్రాంగం ఉన్నతాధికారుల ప్రశంసలు పొందింది. ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామాల్లో జాతీయ రహదారి భూసేకరణ పనులతో పాటు రేలకాయలపల్లి, బాజీ మల్లయ్య గూడెం ప్రాంతంలోని 86 మంది రైతుల నుంచి సీతారామ ప్రాజెక్టు కోసం భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

# మాతా-శిశు కేంద్రం రోగుల కష్టాల మకాం!







**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మాతకి , శిశు కేంద్రం ప్రజలకు కష్టాల కేంద్రమైంది. రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక ఆస్పత్రి ఇప్పుడు రోగులకు భరోసా కాక, భయంకర అనుభవం కలిగిస్తోంది. ఆస్పత్రిలోకి అడుగుపెట్టిన క్షణం నుంచే రోగులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొనే ఇబ్బందులు మాటల్లో చెప్పలేనివి. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, పరిశుభ్రత లేకపోవడం, సౌకర్యాల కొరత, పై అధికారుల పర్యవేక్షణ లేమి అన్ని కలసి రోగులపై భారమై పడుతున్నాయి. చిన్న పిల్లల ప్రాణాలు దరిదాపుల్లోనూ లెక్కచేయని వైద్య విధానం, నర్సుల దురుసు ప్రవర్తన, నిర్లక్ష్య వైద్యుల హాజరు ఈ ఆస్పత్రిని మరణశిబిరం దిశగా నెట్టేస్తున్నాయనే ఆవేదన ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఖమ్మంలోని మాతా–శిశు కేంద్రం రోగుల కన్నీళ్లకు తావిస్తోంది. ప్రతిరోజూ వందలాది మంది మహిళలు, చిన్నారులు ఈ ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందుతున్నా, వారికి తగిన వైద్యసేవలు అందడం లేదు. ఆస్పత్రి పరిసరాలు చెత్తకుప్పలుగా మారి దుర్వాసనతో మునిగిపోయాయి. రోగుల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలు లేవు. ఎండలు మండుతున్నా ఫ్యాన్లు తిరగడం లేదు. తాగునీటి సౌకర్యం లేక బాటిల్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి. మరుగుదొడ్లు కంపుకొడుతూ వాసనతో వాంతులు తెప్పిస్తున్నాయి. పరిశుభ్రతలో విఫలమవుతున్న హాస్పిటల్ నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాన్ని హరించేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోగుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మా పిల్లలకు జ్వరం వచ్చింది అనగానే చేర్చాం. కానీ ఇక్కడ డాక్టర్లు రోజుకి ఒక్కసారి మాత్రమే విజిట్ చేస్తారు. నర్సులు అయితే మందులు సమయానికి ఇవ్వకుండా దురుసుగా మాట్లాడుతున్నారు. ప్రశ్నిస్తే, వెళ్లిపోమని తిట్టేస్తున్నారు. ఇది ఏమిటి వైద్యం?” అని పలువురు బాధితులు వాపోతున్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం - ప్రాణాలతో ఆట...

ఉదయం రాసిన రక్త పరీక్షలు సాయంత్రం శాంపిల్ తీసుకోవడం, మరుసటి రోజు రిపోర్టు ఇవ్వడం సామాన్యమైపోయింది. అప్పటికి చిన్నారుల ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారిపోతుంది. జ్వరం ఉన్న పిల్లలు ఇక్కడ చికిత్స పొందుతుండగా, వారిని చూసుకుంటున్న తల్లులు కూడా వ్యాధులకు గురవుతున్నారు. ఈ పరిస్థితులపై రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, “ఈ ఆస్పత్రిలో పిల్లల ప్రాణాలతో చెలగాటం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలి” అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పర్యవేక్షణ లేకపోవడమే మూలం

హాస్పిటల్‌పై ఎవరూ పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల తనిఖీలు కేవలం పేరుకే పరిమితమైపోయాయి. సిబ్బంది పనితీరు, వైద్యుల బాధ్యత, పరిశుభ్రత అన్నింటి మీద ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. “మా పిల్లలకు సరైన చికిత్స ఇవ్వలేకపోతే ఆస్పత్రి ఎందుకు?” అని ప్రశ్నిస్తున్నారు ప్రజలు. “ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించింది కానీ వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలమైంది. వెంటనే సిబ్బందిని క్రమబద్ధం చేసి, పరిశుభ్రత కల్పించి, వైద్యుల హాజరును ఖచ్చితంగా చేయాలి.

# యూరియా కొరత లేకుండా చూడండి

**కూసుమంచి, మహా:** మండలంలో చిన్న, సన్న కారు రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని మండల వ్యవసాయ అధికారి వాణి కి మంగళవారం తెలంగాణ రైతు సంఘం నాయకులు వినతి చేశారు. సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు యడవల్లి రమణారెడ్డి , బిక్కసాని గంగాధర్ మాట్లాడుతూ. మండలంలో రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని, అలాగే రైతులు యూరియా కొనుగోలు చేసే సమయంలో రైతులకు అవసరం లేకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది అని అవసరం లేని ఎరువులను, మందులను రైతులకు అంటగాడుతున్నారని, దీంతో రైతులు యూరియా కోసం ఏమి చేయాలో తెలియక అవసరం లేకున్నా ఎరువుల దుకాణాల్లో ఎరువులు కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని మండలంలో లేకుండా ఎరువుల దుకాణదారులతో మాట్లాడే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులను అందుబాటు లో ఉంచాలని కోరారు. రైతులకు ఇష్టం లేకుండా అనవసరమైన ఎరువులను ,మందులను అంట కట్టవద్దని స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి పర్యటన వాయిదా?

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 19 (మహా):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపరాష్ట్రపతి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అత్యవసరంగా ఢిల్లీ వెళ్తున్న కారణంగా భద్రాద్రి జిల్లా చండ్రుగొండ మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, బహిరంగ సభ కార్యక్రమాలు వాయిదా వేయడం జరిగిందని, కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంనుండి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తదుపరి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన తేదీలు త్వరలో తెలియచేయడం జరుగుతుందని తెలిపారు.

# షీ టీమ్స్‌పై అవగాహన సదస్సు




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 19(మహా):** కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకకు కొత్తగూడెం సింగరేణి స్కూల్ లో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు,పోక్సో చట్టం పై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, ఏ హెచ్ టి యు పోలీస్,భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్ పాత్రని తెలియచేసారు. ఈ కార్యక్రమలో షీ టీం , ఏ హెచ్ టి యు ఎస్ ఐ రమాదేవి మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగించిన, కొన్నా, అమ్మినా, తీసుకోమని ప్రోత్సహించిన, ట్రాన్స్పోర్ట్ చేసిన వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని,మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడును అని తెలిపారు,18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నంబర్ 8712682131కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్, షీ టీమ్ ఏ ఎస్ ఐ నాగయ్య, పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి



**ఖమ్మం, మహా:** నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీ పై మంగళవారం సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వానాకాలం 2024–25 పంటకు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు ప్రభుత్వం నెల రోజులపాటు పొడిగించిందని సెప్టెంబర్ 12 వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 14 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అన్నారు.

# కారేపల్లి పీహెచ్‌సీ ఎదుట ఆశాల ధర్నా



**కారేపల్లి, మహా :** ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కారేపల్లి పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండిరగ్ పారితోషికాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ కు అందజేశారు.ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, ఆశా వర్కర్స్‌య యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆశ వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రకటనలు చేయటం తప్ప అమలుకు నోచటం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన సమ్మెలో పాల్గని ఆశా వర్కర్స్ డిమాండ్లు న్యాయమైనవని, అధికారంలోకి వస్తే సమ్మె కాలంలో డిమాండ్లను పరిష్కరిస్తామని ప్రకటించి రెండేండ్లు అవుతున్న ఆశాల డిమాండ్లు అమలు చేయకపోగా అడగడానికి వెళ్తున్న ఆశాలపై నిర్భంధాలు పెడుతున్నారని విమర్శించారు. ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగా కళ్యాణి, సరస్వతి, కుమారి,ఈసాల ఈశ్వరి, పద్మ, బుజ్జమ్మ, దేవి, లక్ష్మీ, రేణుక పాల్గొన్నారు.